# సాహిత్యాభిమాని

క్రొవ్విడి కేశవరావు

★

పదిసంవత్సరముల క్రిందటిమాట. నా ప్రకృతి అంతా, ఆదోవిధంగా, యితరులతో, యేమాత్రమూ సంబంధములేనట్టుగా, నడుస్తూండేది.

పేపరు చూడటముకాని, కథలు చదవటముకాని యిష్టంలేని, నాకు మా చెల్లాయి రాజ్యం కథలలో వాటిమీద మక్కువ యేర్పడింది. నా దగ్గిరున్న నాళ్ళూ 'అన్నయ్యా, యీకథ చదివావా, ఆకథ చదివావా' అని అడుగుతూ చదివే దాకా చిన్నపిల్లలా పోరుపెడుతూండేది. తను వ్రాసినవన్నీ పత్రికలలో ప్రచురితమయ్యాక, తీసుకువచ్చి చూపించేది. కనీసం చదివేటందుకు వూరుకునేది కాదు. 'ఏదో, వ్రాస్తున్నావు కదమ్మా, బాగానేవున్నాయి' అనేవాణ్ణి.

'నీవు చదవకుండానే బాగానే అభిప్రాయాలు యిస్తావు. మరీ యింత బద్ధకమేమిటన్నయ్యా. ఎప్పుడూ ఆఫీసులో పడికొట్టుకుంటావు. కాస్త ప్రొద్దుపోవటానికన్నా చదవవేం' అనేది.

నా కళ్ళముందు చిన్నది అలా చెపుతూంటే, అదీ నిజమేమో అనిపించేది. రానురాను ప్రసిద్ధ కథకురాలైపోయింది. ఒకరోజు లైబ్రరీలో పేపరు చదువుకుంటున్నా యుద్ధపువిషయాలు మహారసపట్టులో వున్నాయి. ప్రక్కనున్న, యిద్దరుకుర్రాళ్ళలో ఒకడు 'అరేయ్, రామం, యీవిడ కథలు బాగా వ్రాస్తుందిరా. ఎవరో తెలుసా?' అన్నాడు.

'పేరేమిటిరా'

'రాజ్యం'

'నాకూ తెలియదుకాని బ్రదర్, ఆవిడకథలన్నీ కట్టింగ్స్ నేను దాస్తానురా. అన్నీ నా ఫైల్లో వున్నాయన్నాడు'

'రివ్యూచూసావా, యేమని వుందో,'

'ఏ పేపరులో'

'జేబులోపెట్టుకునే మాట్లాడుతావు, తియవోయ్' అని యిద్దరూ చదువుకున్నారు.

'ఆ, అమ్మాయి, మా...' వెంటనే యెందుకన్నా నా, అని నాలుక కఱచుకున్నా. నావంక పిచ్చివాణ్ణిచూసినట్టు చూసారు వాళ్ళిద్దరూ.

మెల్లిగా యింటికి చేరుకున్నా. ఈ సంగతంతా చెపుదామనుకున్నా. కాని మళ్ళీ అంత అవసరమేమీ కనపడలేదు. చిన్నవాళ్ళ అభివృద్ధిని కోరేవాళ్ళు, వాళ్లను పొగడకూడదన్నమాట జ్ఞాపకమొచ్చింది. ఆఖరుకు చెప్పకుండావుంటేనే మంచిదన్న నిర్ణయానికివచ్చా.

తల్లిదండ్రులు పోయినప్పటినుంచీ, పండుగలకనీ, పబ్బాలకనీ, యింకెవరున్నారు కనుక, నా

'కథాంజలి'కి

25-9-44 తేదిలోపల చందాదారులుగా చేరేవారికి దీపావళి సంచిక వుచితంగా పంపబడును.

'కథాంజలి'

సంవత్సరచందా 1-12-0

నేటే చందాదారులుగా చేరండి

మంచి అవకాశం.

...కే వస్తూంటుంది. అసలు వ్యాధి అంతా చెప్పాలో ...ంసారంకాదు. నాన్న బ్రతికున్నప్పుడే, చాల ...ద, సంసారంనడిచేది. అటువంటి సమయం ... కొంత అప్పుచేసి, రాజ్యం పెళ్ళిచేసారు. ...త్వాత ముచ్చటలన్నీ, యధారీతిగానే జరిగాయి. ... కళ్లారాచూసి చనిపోయారా ముసలిదంప ... ఇప్పటికీ, కొంత అప్పుండగా, కొడుకుపెళ్లి ...లేకపోయారు. ఆ విచారంతోనే మరణించారు ...

'...ళ్లి మగవానికవటం, యేం కష్టంలే' అన్న ...రడింపుమాటలు, కొంత వారిని సేదతీర్చాయి.

తరువాత నాకు వుద్యోగమురావటం, మా ... 'నీవు పెళ్లిత్వరగా చేసుకోవలసింది' అని ఒత్తిడీ ...ంభించింది. కాని నేనే నిర్లక్ష్యభావంతో, ...ణ్ణి. కొన్నాళ్లు రాజ్యానికి కోపం ... గట్టిగా చెపుదామనే యీసారి ...

'...కేమీ పెళ్ళితొందరలేదమ్మా, జరుగుతుం దిలే' అవి వచ్చిచెప్పేటప్పటికి, ప్రాణాలు సగం యెగిరిపోయాయి.

'...న్నయ్యా, యిదివరకు మల్లే, కథలు వ్రాయ టం, మా ...గారికి యిష్టంలేదు. మొన్న తిట్టారు కూడాను' అంది మాటలసందర్భంలో.

'...క్కుండేమిటి, అతనికేం, నష్టం-నీవు వ్రాస్తే ...'

'... అన్నయ్యా, మొన్నొకసారి చాల కోపం... ...ప్పారు. ఇక వ్రాయననికూడా అని పించు...'

'... గతి యేమిటమ్మా'

'ఈమధ్య ఒక కథను పత్రికలోచూసారట మా వూరుకుబ్బులు ఏం, సాధూ మీ ఆవిడ కథలు వ్రాస్తుందా యేమిటిరా, మాట్లాడవేం? అసలు ఆడ దానికి అవేం కథలురా, సిగ్గూయెగ్గూ లేకుండా. నీవన్నా కాస్త కట్టడిచెయ్యి. ఆడదాన్ని మరీ మీద పెడితే చెప్పినమాట వింటుందా' అన్నారట. ఇదీ కారణం. ఇంటికివచ్చి యిక కథలువ్రాస్తే చూసి వూరుకునేదిలేదని గట్టిగాచెప్పారు.'

'తగవులాట యెందుకు, అతని యిష్టప్రకా రంగానే నడచుకో' నెమ్మదిగా అన్నా.

ఇలా కొన్నాళ్లు జరిగిపోయాయి. రాజ్యం కథలువ్రాయటం, పూర్తిగా మానుకుంది. కాని మా బావమరిది కథలు షెల్ బాంబింగ్ లాగ, విరివిగా


మదనకామేశ్వర లేహ్యము.




బలవర్ధకమయినది. మేహము, నిర్బలత, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్య వృద్ధిని, భోగశక్తిని కలిగించుటలో అప్రతిహతమయినది.

2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 1-12-0

రోజాపుష్ప లేహ్యము

మధురమయినది. మలబద్ధకమును తొలగించుటలో అమోఘమైనది. అజీర్ణము, గర్భవాయువు, మూల వ్యాధి, మొదలగు వాటిని హరించి కాలవిరేచన మును చక్కగా కలిగించును.

15 తు॥ డబ్బీ రు. 0-14-0 వి. పి. చార్జి ప్రత్యేకము.

అన్ని ఔషధముల క్యాటలాగు ఉచితం.

పి. సి. ఎ. అండు కంపెనీ,

ఆయుర్వేదసమాజం- పెరిదేపి, నెల్లూరుజిల్లా.

కనపడుతున్నాయి. నాకు ఆశ్చర్యము వేసింది 'యితను కథలు వ్రాయట మేమిటా' అని. ఈ సంగతి రాజ్యాన్ని అడిగితే చెపుతుంది కదా అని వూరుకున్నా.

మళ్లా పండుగకు రాజ్యం, మా యింటికి వచ్చింది.

'ఏమమ్మా, బావ కథలు వ్రాస్తున్నాడే చాల బాగున్నాయి కూడాను. ఇదివరకు అతను వ్రాస్తాడని నాకు తెలియదు' అని అన్నా.

'అవును అన్నయ్యా, యీమధ్యనుంచే వ్రాస్తున్నారు' అని ముక్తసరిగా జవాబిచ్చి వూరుకుంది.

ఏదో ఒకవిషయాన్ని చెప్పకుండా దాస్తున్నదనే సంగతి, ఆమాటలోనే గోచరించింది.

'స్వంతా లేనా' అన్నా.

'అంటే, నీ వుద్దేశం' అంది, మొగుణ్ణి హేళన చేస్తున్నాననే వుద్దేశంతో.

'కాదమ్మా, యెవరన్నా స్నేహితులు...!'

'చాల్లే, వూరుకో అన్నయ్యా, యేం, అంత చేతకానివారనుకున్నావా?'

'ఇప్పుడు నీవు వ్రాస్తే వూరుకుంటాడా'

'ఆయన క్షణానికి ఒకమాట చెప్పేమనిషి కాదు. పట్టుదలయెక్కువ'.

'రాజ్యం, నీవు నాదగ్గిఱ దాస్తునావు. కథలకు నీ కథలశైలికి తేడా యేమీ కనపడటంలేదు. బహుశా నీవు వ్రాసి ఆ పేపరుతో...'

'మొత్తానికి దేవాంతకుడివిరా' అని నవ్వుకుంటూ వెళ్ళిపోయింది.

సరిగ్గా పండుగరోజుకు మా భావమరిదికూడ వూడిపడ్డాడు. ఎంతో కులాసాగా, ఆరోజల్లా గడిపాము. ఇంకా నాలుగురోజులుండమని బతిమాలా, వీలులేదన్నాడు. రాజ్యాన్ని దిగబెట్టివెళ్లమంటే, తాను హోటలుతిండి తినలేనని మొండిపట్టుపట్టాడు.

'అంత రాచకార్యాలు యేమున్నాయి లెద్దూ, రెండురోజులుంచు, ఫరవాలేదు' అన్నా.

'నాకున్న పనులు నీకేం తెలుస్తాయి. ఆఫీసు క్లార్కులకు, ఆమాత్రం తెలివితేటలుండవు' అన్నాడు. గొప్ప కథకుడననే తలబిరుసుతనంతో.

వీధిలో బండికూడ ఆగింది. ప్రయాణమవమన్నాడు. ఇక వెడతానన్నట్లు కళ్లనీరు పెట్టూ సిద్ధమయింది మారాజ్యం. నాకూ వెఱ్ఱికోపం, ఆగలా.

'మీరు సాహిత్యాభిమానులు. సాహిత్యసేవలో యేమరుపాటు పొందుకండి' అని జవాబుకు యెదురు చూడకుండావచ్చి కుర్చీలోకూలబడ్డా క్షోభితహృదయంతో.


ఈశ్వర్స

రత్నపురుష లేహ్యం

శుక్లనష్టము, మలబద్ధము, నరముల బలహీనత, నీరసము తగ్గించి బలము, కండపుష్టి, రక్తము, వీర్యవృద్ధి నిచ్చును.

గనోక్వెల్

అన్ని సెగలను అద్భుతముగ తగ్గించును. ఇతరౌషధములకు లోబడని కేసులలో సహితము యిది కుదుర్చును. మూత్రనాళమందలి మంట, రసివంటి చెడ్డనీరు స్రవించుట అద్భుతముగ తగ్గించును.

కుముద

స్త్రీల తెల్ల, ఎర్రకుసుమలు, అకాలబహిష్టు, ఋతుశూల, వెన్నునొప్పి, గుండెనొప్పి, తగ్గించును. ఋతురక్తమును జారీచేయును. గర్భఘాతమును కాకుండచేయును.

అన్ని గొప్ప మందులషాపులయందును దొరకును

ఈశ్వర ఫార్మసీ,

మద్రాసు.